ప్రజాశక్తి

శుక్రవారం 20 అక్టోబర్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా







టూనా చేపల బోటు




నష్టాల వేట..!!

- సముద్రంలో తగ్గిన మత్స్య సంపద
- మత్స్యకారులకు కష్టాలు
- దిగజారిన రొయ్య ధర
- పెట్టిన ఖర్చులు రాక ఆందోళనలో బోటు యజమానులు

మత్స్యకారులకు వేట కష్టాలు తప్పడం లేదు. ఆటు పోటులకు ఎదురెళ్లి వారాల తరబడి సముద్రంలో వేటాడినా కష్టానికి తగిన ఫలితం దక్కడం లేదు. ఎల్‌నినో ప్రభావంతో సముద్ర ఉపరితల వాతావరణంలో వేడి పెరిగి చేపలు దొరక్కుండా పోతున్నాయని మత్స్యకారులు చెబుతున్నారు. అంతేగాక రొయ్యల ధరలు తగ్గడంతో నష్టాలను మూటగట్టుకోవాల్సి వస్తోందని బోట్ల యజమానులు వాపోతున్నారు.

(పూర్తి వివరాలు 6వ పేజీలో)

మచిలీపట్నంలో దీక్షలను ప్రారంభిస్తున్న బొడ్డు నాగేశ్వరరావు



వార్త 6లో

ఒపిఎస్ అమలు చేయకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదు

పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు

విజయవాడలో దీక్షలు చేస్తున్న యుటిఎఫ్ నేతలు



వార్త మెయిన్‌లో



నేడు ఇంద్రకీలాద్రికి సిఎం రాక

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మూలానక్షత్రం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకోనున్నారు. ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమ సమర్పించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, దసరా ఉత్సవాల స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా సిఎం పర్యటనపై గురువారం సమీక్ష నిర్వహించారు. అలాగే మూలానక్షత్రం రోజున సుమారు 1.50 లక్షల మందికిపైగా సందర్శకులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.







పోషకాహార స్టాల్ పరిశీలన

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు నగర పంచాయతీలోని 10, 11 వార్డుల పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌ను చైర్పర్సన్ గత్తం కస్తూరిబాయి కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల పిండితో తయారు చేసిన కేక్‌ను కస్తూరిబాయ్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు వై.విజయలక్ష్మి, గుమ్మా వెంకటేశ్వరి, తంగిరాా వెంకటరెడ్డి, పర్సా శ్రీనివాసరావు, కొలికపోగు నిర్మల, కమిషనర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

పద్మావతికి సన్మానం

ప్రజాశక్తి-నందిగామ: కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మావతిని గురువారం కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ ఘనంగా సన్మానించారు. మాగల్లు గ్రామంలో రవిశంకర్ గృహంలో ఎంపిటీసి శోభారాణి తదితరులు పద్మావతిని సత్కరించారు.

ఇద్దరు చిన్నారులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నందిగామ: అతి పిన్న వయసులో తల్లిదండ్రులను



కోల్పోయిన చిన్నారులు దర్శి వెంకటకృష్ణ, దర్శి త్రినాథ్‌లకు నందిగామ కాకతీయ విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్ చేయూతనందించారు. స్కూలు యాజమాన్యం, అధ్యాపక బృందం తరపున రెండు లక్షల రూపాయలను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందించారు.

నారా భువనేశ్వరికి సంఘీభావం

ప్రజాశక్తి-వన్‌టౌన్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ బాబు కోసం మేము సైతం అంటూ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ సూచనల మేరకు టిడిపి పశ్చిమ నాయకులు ఎంఎస్. బేగ్ సారథ్యంలో విజయవాడ పశ్చిమ మహిళ అధ్యక్షురాలు సుకాశి సరిత ఆధ్వర్యంలో మహిళ విభాగం నేతలు రాజమండ్రిలో నారా భువనేశ్వరి వద్దకు వెళ్ళి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సుకాశి సరిత మాట్లాడుతు చంద్రబాబు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు. చివరకు భువనేశ్వరిని కలువడానికి కూడా అనుమతిలేదంటూ పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని ఖండించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్ నసీమా, పశ్చిమ నియోజకవర్గం అంగన్వాడీ కన్వీనర్ లక్కు శాంతి, కొట్టేటి సరిత,బండారు జ్యోతి, ముర్రి అపర్ణ, షేక్ షకీల,కోసన లక్ష్మి, శానం వాణి, కసింకోట మల్లేశ్వరి, జి జానకి,వరలక్ష్మి, బి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యమే సిఎం లక్ష్యం

ప్రజాశక్తి-భవానీపురం: అందరికీ ఆరోగ్యం జగనన్న ప్రభుత్వ లక్ష్యమని పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక 40వ డివిజన్ విజేత పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుని వెలంపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అందరి సమన్వయంతో విజయవంతంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల అంజనేయ రెడ్డి, నాయకులు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, కళ్లెం కష్ణ రెడ్డి, రోసిరెడ్డి, శివరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ:** ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 59 వ డివిజన్ లూనా సెంటర్ గుజ్జల సరళా దేవి కళ్యాణ మండపంలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఎండి షాహినా సుల్తానాతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ మాధవి, నాయకులు హఫీజుల్లా, దేవిరెడ్డి రమేష్ రెడ్డి పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని 13,14వ వార్డు ప్రజలకు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య నిపుణులు డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ శైలా, సచివాలయం అడ్మిన్ రవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యస్ లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు : సిపి



ప్రజాశక్తి-విజయవాడ: సిఎం వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పించడానికి శుక్రవారం వస్తున్న సందర్భంగా ఎటువంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడంతో పాటు బందోబస్త్ నిర్వహించు అధికారులకు, సిబ్బందికి గురువారం సిటీ ఏ.ఆర్ గ్రౌండ్స్‌లో నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, ఇతర అధికారులతో కలిసి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నగర సిపి కాంతి రాణా టాటా మాట్లాడుతూ యాత్రికుల రద్దీని గమనిస్తూ ఎక్కడికక్కడ హోల్డింగ్ ప్రదేశాలలో యాత్రికులను నిలుపుదల చేస్తూ, క్యూ లైన్లలో ఎక్కడా రద్దీ ఏర్పడకుండా పోలీసు అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. క్యూలైన్లలో వీలైంత త్వరగా భక్తులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకునేందుకు , కనకదుర్గా నగర్, అన్న ప్రసాద వితరణ ప్రదేశం, ప్రసాదం కౌంటర్ల వద్ద రద్దీని గమనిస్తూ ప్రతి సెక్టార్‌లో విధులు నిర్వహించు అధికారులకు, సిబ్బందికి ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశామన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయము చేసుకుంటూ పటిష్ట బందోబస్త్ నిర్వహించాలన్నారు.


వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-మైలవరం

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మైలవరంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మైలవరం చంద్రబాబు నగర్‌కు చెందిన షేక్ రహీం (40) లారీ క్లీనర్‌గా పని చేస్తున్నాడు. రహీం గతంలో కె.రాజు అనే లారీ ఓనర్ వద్ద క్లీనర్‌గా పని చేసిన సమయంలో బాకీ పడ్డాడు. ఆ బాకీ తీర్చడానికి మరో లారీ ఓనర్ కె. గణేష్ వద్ద రూ.50 వేలు తీసుకొని తన వద్ద క్లీనర్‌గా పని చేస్తానని చెప్పారు. తన వద్ద పని చేయకుండా పాత ఓనర్ వద్ద పని చేస్తుండటంతో గణేష్ డబ్బులు తిరిగి చెల్లించాలని ఒత్తిడి తీసుకువచ్చాడు. బుధవారం రాత్రి మైలవరంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో రహీమ్‌ను ఉంచి తన బాకీ చెల్లిస్తేనే వదులుతానని గదికి తాళం వేసి వెళ్లిపోయాడు. దీంతో మనస్థాపానికి గురైన రహీం గదిలో ఉన్న ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎస్ఐ హరిప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కంసాని సేవలు శ్లాఘనీయం : టిడిపి

ప్రజాశక్తి-నందిగామ: అంబారుపేట సత్యమ్మ గుడి మాజీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు కంసాని శ్రీనివాసరావు సేవలు శ్లాఘనీయమని టిడిపి



నాయకులు పేర్కొన్నారు. శ్రీనివాసరావు సంస్మరణ సభ గురువారం అంబారుపేటలో జరిగింది. నందిగామ పట్టణ మాజీ అధ్యక్షులు కొండూరు వెంకటరమణ మాట్లాడుతూ శ్రీనివాసరావు పార్టీకి చేసిన సేవలు గురించి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు గాడిపర్తి రామకష్ణ, తోటకూర సూర్యనారాయణ, నాగ శ్రీను, వాసు, పూర్ణ, కంసాని రాజు తదితరులు పాల్గొన్నారు.

వరి పంటల పరిశీలన

ప్రజాశక్తి-తిరువూరు: మండలంలోని వావిలాల గ్రామంలో ఎండిపోయిన వరి పొలాలను మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆపార్టీ నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. ముష్టికుంట్ల ఎన్ ఎస్పీ మేజర్ కాలువకు సాగర్ జలాలు తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రాకు రాకపోవటంతో వర్షాభావ పరిస్థితులకు వరి పంటలు ఎండి పోతున్నాయని అయన. ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి పొలాల్లోనే బైఠాయించి నిరసన తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు కనీసం అరగంట సమయం రైతుల కోసం కేటాయించకపోవటం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శావల దేవదత్తు, గద్దె వెంకటేశ్వరరావు, వెదురు వెంకట నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి : మర్రి రాజశేఖర్

ప్రజాశక్తి-విజయవాడ: రానున్న ఎన్నికల్లో వైసిపిని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చే దిశగా ప్రతిఒక్కరూ పని చేయాలని ఎమ్మెల్సీ, వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ అన్నారు. సత్యనారాయణపురంలోని గాయత్రీ కన్వెన్షన్ సెంటర్ నందు 'ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి..?' అనే కార్యక్రమంపై వర్క్‌షాప్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ నవంబర్ ఒకటి నుంచి జరగబోయే 'ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి..?' కార్యక్రమంపై నేతలు, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరితో ముఖాముఖి నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు



మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్

కడవకొల్లు నరసింహారావు, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైసీపీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంఛార్జిలు, కోఆర్డినేటర్లు, కన్వీనర్లు పాల్గొన్నారు.

ఊర చెరువు అభివృద్ధి పనుల పరిశీలన



ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా మరియు శరవేగంగా సాగుతున్న ఊరచెరువు అభివద్ధి పనులను గురువారం జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ జగ్గయ్యపేట ఎర్రకాలువ నుంచి వచ్చే మురుగునీటిని చెరువులో కలవకుండా దారి మళ్లించడం జరిగిందని దాని ద్వారా చెరువు నీరు కలుషితం కాకుండా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగ మల్లేశ్వరరావు, కౌన్సిలర్ నూకల సాంబ శివ రావు, మునిసిపల్ అధికారులు, సచివాలయం సిబ్బంది, వైసిపిపి నాయకులు తన్నీరు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధి పనులలో భాగంగా సామినేని విశ్వనాథం చిల్డ్రన్స్ పార్కులో రూ. 5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన టాయిలెట్లు మరియు ఇతర ఏర్పాట్లను పట్టణ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్ పర్సన్ షేక్ హాఫిజున్నిసా ఫిరోజ్ ఖాన్, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి ప్రారంభించారు.



'మిక్'లో దసరా వేడుకలు

ప్రజాశక్తి-కంచికచర్ల

కంచికచర్ల మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ లో గురువారం దసరా వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వంశీ కిరణ్ తెలిపారు. వేడుకల్లో భాగంగా కళాశాల ప్రాంగణంలో బతుకమ్మలను ఏర్పాటు చేశారు. కళాశాల విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడారు. విద్యార్థునుల ఆటపాటలతో, సాంప్రదాయ నత్యాలతో కార్యక్రమం అధ్యంతం అత్యంత ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పోటీల్లో విజేతలకు బహుమతులను కళాశాల సీఈఓ డి. పాండు రంగారావు, మేనేజ్మెంట్ నెంబర్ ఎం. సుహాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వంశీ కిరణ్ అందజేశారు.

పెనుగంచిప్రోలులో అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో రూ.43.60 లక్షలతో నిర్మించిన రెండు రైతు భరోసా కేంద్రాలు, 40 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లు, 11.15 లక్షల రూపాయలతో నిర్మించిన పిఎసిఎస్ గోడౌన్, దాతల సహాయంతో హిందూ శ్మశానవాటికలో ఏర్పాటు చేసిన పలు అభివద్ధి కార్యక్రమాలను గురువారం రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్లో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. ఎవరు ఎన్ని కేసులు వేసినా జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మావతి, మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ జ్యోతి బ్రహ్మం,పెనుగంచిప్రోలు సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, ఎంపీపీ మార్కపుడి గాంధీ, జెడ్పిటిసి వూట్ల నాగమణి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, మండల అధ్యక్షుడు కనకపుడి భాస్కర్,సొసైటీ అధ్యక్షులు పిడికిటి కోటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే కొహెన్స్ లైఫ్ సైన్సెస్ వారి సిఎస్ఆర్ నిధులతో పెనుగంచిప్రోలు పంచాయతీ కార్మికులకు యప్రాన్లు, కళ్లజోళ్లు, గమ్ బూట్లు, హాండ్



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఉదయభాను

గ్లోవ్స్‌లనుఉదయభాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు అమోఘమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాస్, జంగాల వాసు, షాబుద్దీన్, కొహెన్స్ లైఫ్ సైన్సెస్ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



పంటలు పరిశీలిస్తున్న కొల్లు రవీంద్ర

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతులకు ఇబ్బందులు : కొల్లు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం నియోజకవర్గం పెదపట్నం గ్రామంలో ప్రభుత్వం నీళ్లు అందించక సుమారు 1000 ఎకరాలు మేర పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర వాపోయారు. గురువారం పెదపట్నం గ్రామంలో పర్యటించి నీళ్లు లేక ఎండిపోయిన పంట పొలాలను కొల్లు రవీంద్ర పరిశీలించారు.ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఎకరాకి 30 నుంచి 35 వేల రూపాయలు ఖర్చుపెట్టిన నీళ్లందక పొలాలు బీటలు వారే పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సభల్లో ప్రసంగాలు ఇవ్వడానికి తప్ప పరిపాలనికి పనికిరాని వ్యక్తిగా తయారయ్యారు. ఈ ముఖ్యమంత్రి స్వార్ధ రాజకీయాలు వలన కష్ణా జలాలపై హక్కును పోగొట్టుకోవలసిన పరిస్థితి నెలకొందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మైనింగ్ మాఫియా మీద తప్ప రైతులుకు సరైన సమయంలో నీళ్లు అందించే పాపాన పోలేదన్నారు. ఈ ప్రభుత్వం తక్షణమే రైతులకు నీళ్లు అందించి ఆదుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమానికి నాంది పలుకుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో కష్ణా జిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, రూరల్ పార్టీ అధ్యక్షుడు కుంచే నాని, మీనవెల్లి నాగేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితునికి నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి గరికపాటి చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలబడి ఆర్థిక సాయం అందించారు. అంపావురంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో కందుకూరి వెంకటేశ్వం రావు తన ఇంటితో పాటు సర్వం కోల్పోయారు. అగ్నిప్రమాద బాధితునికి గరికపాటి ఛారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిత్యావసరాలు, వంట సామాను, దుప్పట్లతో పాటు బట్టలను జనసేన గన్నవరం నియోజకవర్గ నాయకుడు చలమలశెట్టి రమేష్ బాబు చేతులమీదుగా గురువారం అందజేశారు ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ అదినేత గరికపాటి శివ,గరికపాటి సురేష్, వడ్డి శేఖర్, జనసేన అధ్యక్షుడు అహ్మద్, మండల కమిటీ సభ్యులు సుంకర జర్జున్, వడ్డీ అశోక్, రాజేష్, భార్గవ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



నిత్యవసరాలు అందజేస్తున్న గరికపాటి సురేష్,చలమలశెట్టి రమేష్ బాబు

రక్తహీనత నివారణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పిల్లలు, గర్భిణీ స్త్రీలలో రక్తహీనతను అధిగమించేందుకు అవసరమైన చర్యలను చేపట్టా లని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి రాష్ట్ర సచివా లయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె యస్ జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ వారి బంగ్లా నుంచి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆయా అంశాలలో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో చేరుకునేందుకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పాఠశాల విద్య, ఎస్ డీజీ (సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్), వైద్య ఆరోగ్యం, శిశు సంక్షేమ మహిళాభివద్ధి, జగనన్నకు చెబుదాం, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ఆయన సమీక్షించి కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ వీడియోకాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలు, గర్భిణీ ల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు. వారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రాలను అందించడంతోపాటు పౌష్టిక ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నపిల్లలు వారి వయసుకు తగ్గ బరువు, ఎత్తు కొలతలను కచ్చితంగా రిజిస్టర్లో నమోదు చేయాలని, మొదట అంగనవాడి కార్యకర్త నమోదు చేసిన కొలతలను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీ హెచ్ ఓ), సచివాలయ మహిళా పోలీస్ ఇరువురి సమక్షంలో తిరిగి మరోమారు కొలతలను పరిశీలించాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జి గీతాబాయి, జిల్లా విద్యాశాఖ అధికారిణి తాహెర సుల్తానా, ఐసిడిఎస్ పిడి సువర్ణ పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'లో వైద్య పరీక్షలు



గుడివాడరూరల్ మండలం చౌటపల్లిలో పాల్గొన్న అధికారులు, నాయకులు

ప్రజాశక్తి - గుడివాడ: గుడివాడ రూరల్ మండలం చౌటపల్లి గ్రామ సచివాలయం పరిధిలో ఎంపీపీ గద్దె పుష్ప రాణి ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ బట్టు నాగమల్లేశ్వరి చేతుల మీదుగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో పి.పద్మావతి, తహశీల్దార్ కే.ఆంజనేయులు, ఎంపిడివో కుమారి డాక్టర్ అనగాని వెంకటరమణ, ఈవోపీఆర్డీ డి. వెంకటేశ్వరరావు, వైయస్సార్సీపి మండల అధ్యక్షులు మట్టా జాన్ విక్టర్, చౌటుపల్లి సర్పంచ్ వెలగలేటి రమ్య, సిద్ధాంతం సర్పంచ్ ఇస్నా కష్ణమూర్తి, శేరీవేల్పూరు సర్పంచ్ మేడేపల్లి ప్రభాకర్ రావు, సేరిదింటకూరు సర్పంచ్ మేడేపల్లి అదష్ట కుమారి, వైయస్సార్సీపీ నాయకులు సూరపనేని కళ్యాణ్ గారు అట్లూరి గాంధీ, వీరమాచినేని శ్రీనివాసరావు, పంచా యతీ కార్యదర్శి పూర్ణచంద్రరావు, ప్రజా ప్రతినిధులు, వైద్యులు, మెడికల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల మండలం లోని అయినపూరు ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఎంఎల్ఏ కైలే అనిల్‌కుమార్ పాల్గొని వైద్య పరీక్షలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అయినపూర్ గ్రామ సర్పంచ్ కొండా జయలక్ష్మి, కూడేరు గ్రామ సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు వీర్ల ఆదిశేషు, వైయస్సార్ పార్టీ నాయకులు అప్పిరెడ్డి, సొంటి వెంకటేశ్వరావు, కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, కంబపు రాంబాబు, మామిడిపల్లి సర్పంచ్ పాములపల్లి సుబ్రహ్మణ్యం, స్థానిక ఎఎన్ఎం శివకుమారి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గూడూరు :** గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి గూడూరు ఎంపిపి సంగా మధుసూదన రావు ముఖ్య అతిధిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి రోగులకు మందులు పంపిణి చేసారు. మండల పార్టీ అధ్యక్షులు పర్ణం. పెదబాబు, ఎంపీడీఓ సుబ్బారావు, తహశీల్దార విజయ ప్రసాద్, సర్పంచ్ యక్కల.మాధవి నాగరాజు, ఎంపీటీసీ పేరిశెట్టి తేజోవతి మధు, వైస్సార్సీపీ నాయకులు నాగరాజు, మధు, వెంకయ్యా నాయుడు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ :** మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలో 27వ వార్డు సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డు ఇంచార్జి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ అచ్చాబా, కార్పోరేటర్లు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) :** ఉంగుటూరు మండలం, పొట్టిపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం గ్రామ సర్పంచ్ కె.జ్యోతి ,ఎన్ ఎ పేట గ్రామ సర్పంచ్ ఎన్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండి జి.ఎస్.వి శేషగిరిరావు డాక్టర్ ఎస్.కె కరిముల్లా , డాక్టర్ బి. మోహనరావు, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని శేరి కల్వపూడి గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో గురువారం "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఆ గ్రామం నుండి వచ్చిన ప్రజల వారి ఆరోగ్య సమస్యలను పరిశీలించి 519 మందికి అవసరమగు వైద్య పరీక్షలు నిర్వహించారు ఇంటింటీకీ సర్వేలో తేలిన అనారోగ్యంతో ఉన్న వారికి కూడా గుడ్లవల్లేరు పిహెచ్సి వైద్యులు, వైద్య సిబ్బందిచే పరీక్షలు నిర్వహించి అవసరమగు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి కళ్ళ జోళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలిమెట్ల సర్పంచ్ అడుసుమిల్లి సత్యనారాయణ, తాసిల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్ , ఎంపీడీవో దారపు శ్రీనివాస్, కార్యదర్శులు ఎలీషా రావు, ఏజెయల్ నరసింహారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో మెరుగైన వైద్యం అందిస్తూ వైద్యరంగ చరిత్రలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సరికొత్త అధ్యాయం సష్టించారని చెరుకూరి శ్రీనివాస్ అన్నారు.బాపులపాడు మండలం మడిచర్లలో గ్రామంలో గురువారం నిర్వహించిన సురక్ష ఆరోగ్య శిబిరాన్ని సర్పంచ్ ఆజ్మీరా శాంతమ్మ,ఎంపీడీఓ జోగేశ్వరరావులతో కలసి ప్రారంభించారు.711 మందికి కళ్ళు, గుండె, తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. నక్కా గాంధీ, ఎంపీపీ నగేష్, జెడ్పీటీసీ గంగాభవాని, ఎంపీటీసీ భూక్యాదేవి, ఉపసర్పంచ్ తాళం సుబ్రమణ్యేశ్వరరావు పాల్గొన్నారు.సిహెచ్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** గండిగుంట గ్రామసచివాలయ ఆవరణలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. సచివాలయ పరిధిలో ఆనంద పురం, మూర్తిరాజుపాలెం, కాకాని నగర్ ప్రజలకు వైద్యపరీక్షలు చేసి, మందులు అందజేశారు. పౌష్టికాహారం విశిష్టత, లభించే ఆహార పదార్థాలు తెలియజేసేలా అంగన్వాడీ వర్కర్లు ఏర్పాటు చేసిన స్టాలు ఎంపీడీవో విమాదేవి, తహసిల్దార్ మస్తాన్ ఇతర అధికారులు సందర్శించారు.



గుడ్లవల్లేరు మండలంలో...



పమిడిముక్కల మండలంలో...

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చల్లపల్లి : విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పేలిన ఘటనలో ఒళ్ళు కాలిన వద్దులలో ఒకరు మతి చెందారు. చల్లపల్లిలో ఈ నెల 17న పెట్రోల్ బంకు వద్ద ట్రాన్స్ ఫార్మర్ పేలింది. ఘటనలో చల్లపల్లి నారాయణరావు నగర్ కాలనీకి చెందిన పసుపులేటి చినసాంబయ్య తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సినిమా హాలులో పనిచేసి జీవించే చినసాంబయ్య మరణం వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

నేడు విద్యుత్ పొదుపుపై అవగాహన

ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యుత్ పొదుపు పై వినియోగదారులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్న ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు డివిజనల్ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీరు డి.కష్ణనాయక్ గురువారం ఒప్రకటనలో తెలిపారు. శ్రీనివాస కళాశాల రోడ్డులో శ్రీనారాయణాద్రి నిలయం అపార్టుమెంట్ నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు నిర్వహించే సదస్సులో డివిజన్ పరిధిలో ఉయ్యూరు, చల్లపల్లి, అవనిగడ్డ మండలాల వినియోగ దారులు పాల్గొని విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించుకోవాలని పేర్కొన్నారు.



బోనస్ అందిస్తున్న చలసాని ఆంజనేయులు

పాడి రైతుల ఆర్థికాభివృద్ధే ధ్యేయం : చలసాని

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: పాడి రైతు కుటుంబాల ఆర్థికాభివృద్దే కృష్ణామిల్క్ యూనియన్ ధ్యేయమని చైర్మన్ చలసాని ఆంజనే యులు పేర్కొన్నారు. హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని గూగులంపాడు, ముసునూరుపాలసొసైటీలను గురువారం ఆయన సందర్శించారు. పాడిరైతుల సంక్షేమమే మన మతం అలు పెరుగని సేవ మన అభిమతం అనే కార్యక్రమంలో భాగంగా పాల సేకరణ, వెన్న శాతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సొసైటీ సబ్బులు, పలకవర్గ సభ్యులు, రైతులతో ముఖాముఖి నిర్వహిం చారు. పశుపోషణలో తీసుకోవలసిన జాగ్రత్తలు , యూనియన్ వారి ద్వారా సబ్సిడీపై వచ్చే మేలుజాతి సెమన్, సబ్సిడీపై దాణా, క్యాల్షియం, మినరల్ మిక్చర్, ఏ సిటీ,గేదెల ఇన్సూరెన్ గురించి రైతులకు వివరించారు. సొసైటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో గోగులంపాడు సంఘం నందు 210 మందికి రూ.72,5500, ముసునూరు సంఘంలో 327 మందికి 26,1961 పాడిరైతులకు బోనస్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తిని పెంపొందించేందుకు మేలు జాతి పశువుల కొనుగోలుకు సహకారమంది స్తున్నామన్నారు. కల్యాణమస్తు పథకం అమలు చేస్తున్నామని, ఏడాదికి మూడు సార్లు బోనస్ పంపిణీ చేస్తున్నామని చలసాని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా బోర్డు డ్కెరెక్టర్ ఎస్.వెంకట శివ జ్యోతి, మేనే జర్ కిరణ్, సంఘ అధ్యక్షులు పి.కష్ణ మోహన్,జి. ఏడుకొండలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక ఏఏఎన్ఎం అండ్ వివిఆర్ ఎస్ ఆర్ పాలిటెక్నిక్ లో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు .ఈ వైద్య శిబిరంలో పాలిటెక్నిక్ సిబ్బందికి కంటి,చెవి ,దంత , బోన్ డెన్సిటీ కిడ్నీ, హదయ సంబంధిత పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షలను అమరావతి సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి ,దుహిత దంత వైద్యశాల, ఆంధ్ర హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ అచ్యుత బాబు ఆధ్వర్యంలో 120 మంది కళాశాల సిబ్బందికి సంబంధిత పరీక్షలు నిర్వహించి సూచనలు సలహాలు అందించారు. ఈ వైద్య శిబిరాన్ని పాలిటెక్నిక్ ఎగ్జిక్యూటివ్ మెంటార్ ఎన్.ఎస్ ఎస్ వి రామాంజనేయులు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్స్ వల్లభనేని సుబ్బారావు చౌదరి, పోలవరపు వెంకటరావు, వైపిసి ప్రసాద్, సూరపునేని పరంధామయ్య, అగ్నిహెూత్రం ఫణి గోపాల్ పాల్గొన్నారు.

తొలిసారి మహాచండీగా...

దర్శనానికి తెల్లవారుజాము నుంచే బారులు తీరిన యాత్రికులు

నేడు పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం జగన్

ప్రజాశక్తి-వన్‌టౌన్: దసరా నవరాత్రుల్లో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రి ఆలయ చరిత్రలోనే తొలిసారిగా మహాచండీ దేవి అలంకారంలో దుర్గమ్మ యాత్రికులకు దర్శనమిచ్చింది. అధిక శ్రవణం, తిథి హెచ్చుతగ్గులు తేడా వల్లే అమ్మవారి అలంకారంలో మార్పులు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఐదో రోజు గురువారం ఉదయం మూడు గంటల నుంచే మహాచండీ దర్శనం కోసం యాత్రికులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. దాదాపు 70 సంవత్సరాల తరువాత దేవస్థానం అధికారులు శ్రీ మహాచండీ దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనానికి ఏర్పాట్లు చేయటంతో యాత్రికులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. గురువారం సుమారు లక్ష మందికి పైగా యాత్రికులు దుర్గమ్మను దర్శించుకున్నట్లు దేవస్థాన అధికారులు అంచనా వేస్తున్నారు. వినాయకుడి గుడి నుంచి ప్రారంభమయ్యే క్యూలైన్లలో వస్తున్న యాత్రికులకు దారి పొడవునా మంచినీరు, పసి పిల్లలకు వేడి పాలు స్వచ్ఛంద కార్యకర్తలు అందించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, సిపి కాంతిరాణా టాటా, ఇఒ కె.ఎస్.రామరావు, చైర్మన్ కర్నాటి రాంబాబ ఏర్పాట్లను పర్యవేక్షించారు. మహా చండీదేవిగా అలంకారం ఉన్న దుర్గమ్మను కేంద్ర మంత్రి నారాయణస్వామి, రాష్ట్ర డిప్యూటీ సిఎం రాజన్నదొర, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, ప్రభుత్వ విఫ్ సామినేని ఉదయభాను, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, శివస్వామి, ఏసిబి కోర్టు జడ్జి, దేవాదాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్, సినీ నటి మెహరిన్, దుర్గగుడి పూర్వ ఇఓలు సూర్యకుమారి, కోటేశ్వరమ్మ దర్శించకున్నారు.

నేడు సరస్వతీ దేవిగా...

ప్రజాశక్తి-వన్‌టౌన్, విజయవాడఅర్బన్

దసరా ఉత్సవాలలో భాగంగా ఈ నెల 20వ తేదీ శుక్రవారం సర్వస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మ యాత్రికులకు దర్శనమివ్వనున్నారు. శుక్రవారం పెద్దలతో పాటు పాఠశాల, కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివస్తారు. సుమారు రెండు లక్షల మంది వరకూ సరస్వతీదేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించుకునేందుకు గురువారం అర్థరాత్రి నుంచే క్యూ లైన్లలో వేచి ఉన్నారు. సరస్వతీ దేవి అలంకారంలో ఉండే దుర్గమ్మకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇంద్రకీలాద్రికి శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు చేరుకోనున్నారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లను జిల్లా అధికార యంత్రాంగం గురువారం పరిశీలించింది. ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా.. యాత్రికులకు భక్తులకు అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన చర్యలపై సిపి మార్గనిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది సమక్షంలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ నిర్వహించారు. కాన్వాయ్ దిగువ నుంచి ఇంద్రకీలాద్రి పైకి సాఫీగా చేరుకునేలా ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ విశాల్ గున్ని, సబ్ కలెక్టర్ అదితి సింగ్, ఆలయ ఈవో కేఎస్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఆదాయం రూ.35 లక్షలు

ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఐదో రోజు గురువారం వివిధ టిక్కెట్ల ద్వారా రూ.35,16,024 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రామారావు తెలిపారు. రూ.500 టికెట్ల ద్వారా రూ.15 లక్షలు, రూ.300 టిక్కెట్టు ద్వారా రూ 4.35 లక్షలు, రూ.100 టిక్కెట్ల ద్వారా రూ.3.70 లక్షలు, కేశఖండన టిక్కెట్ల ద్వారా రూ.66 వేలు, 57 వేల లడ్డూ ప్రసాదం టిక్కెట్ల ద్వారా రూ.8.55 లక్షలు ఆదాయం లభించినట్లు తెలిపారు.



వివిధ రూపాల్లో దుర్గమ్మ

ప్రజాశక్తి-వన్‌టౌన్: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా స్థానిక చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఐదవ రోజైన గురువారం శ్రీ లలితాత్రిపుర సుందరీ దేవి అలంకారంతో యాత్రికులకు దర్శనమిచ్చారు. జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ, పాలకమండలి ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.





కంచికచర్ల: స్థానిక జుజ్జూరు రోడ్డులో విశ్వశాంతి మండలి ఆధ్వర్యంలో గురువారం అన్నపూర్ణా దేవి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా భారీ అన్నదానం నిర్వహించారు. దేవతా విగ్రహాల వద్ద రాత్రి సమయంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూలతో బతుకమ్మ ఆటలు నిర్వహించారు. **మైలవరం:** మైలవరం తిరువూరు రోడ్డులోని శ్రీ పాండురంగ రుక్మిణి సమేత ఆలయంలో అమ్మవారిని నిమ్మకాయలతో అలంకరించారు. **తిరువూరు:** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తిరువూరు ఎస్-ఎల్ఆర్ ప్రతిభ మోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థునులు బతుకమ్మ పండుగ గురువారం ఆనందోత్సవాలతో నిర్వహించారు. తంగేడు పూలతో బతుకమ్మలను అలం కరించి కోలాటం, నత్యాలతో పాటలు పాడి అలరించారు. ప్రకతిని ఆరాధించే పండుగ దసరా అని కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.శ్రీనివాస్ అన్నారు.



తిరువూరులో...

నందిగామ: అంబారుపేట శ్రీ సత్యమ్మతల్లి అమ్మవారికి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ దంపతులు గురువారం పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీ సత్యమ్మతల్లి అమ్మవారి దేవస్థానానికి మేళతాళాలతో ఇంటి నుంచి పట్టువస్త్రాలతో కాలినడకన చేరుకున్న వారికి ఘన స్వాగతం పలికారు.



చిట్టినగర్ ఆలయంలో...



చండీమాతకు నృత్య హారతి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నవరాత్రి ఉత్సవాలతో శోభాయమానంగా అలంకరించిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో జగన్మాత పాదాల చెంత కళాకారులు తమ నత్యాలతో జగన్మాతకు హారతి పలికారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు తన నత్య, సంగీత కళలతో ప్రేక్షకులను రంజింపజేశారు. అమ్మవారి దర్శనం చేసుకున్న ప్రతి యాత్రికుడికి ఈ వేదికపై వైభవోపేతంగా జరుగుతున్న సాంస్కతిక కార్యక్రమాలు ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి. ఆధ్యాత్మిక సౌరభాలు గుబాళింపచేసేలా సాగుతున్న ఈ వేదికపై గురువారం ఉదయం పది గంటలకు చల్లపల్లికి చెందిన బి.సామ్రాజ్యం గణపతి భజనతో ప్రారంభమయ్యాయి. భక్తి రంజనిలో భాగంగా ఎం.అన్నపూర్ణ వీణానాదం, పి. సూర్యకాంతి, కే అలివేలు మంగ, పద్మశ్రీ హేమంత్, శివరామకష్ణలు ప్రదర్శించిన కూచిపూడి నత్యం, పొన్నవోలు వెంకట శ్రీనివాస్ ధార్మికోపన్యాసం, పి. ఫణి కుమార్ ఫ్లూటుపై పలికించిన అద్భుత సంగీతం ఆకట్టుకుంది.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సదుపాయం ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యం సుహాసిని సీతమ్మ వారి పాదాలు తదితర ప్రాంతాల్లో వైద్య శిబిరాలను తనిఖీలు నిర్వహించారు. సిబ్బంది తమ విధి నిర్వహణ అంకిత భావంతో పని చేయాలని సూచించారు. మూలా నక్షత్రం సందర్భంగా వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎటువంటి అత్యవసన వైద్య అవసరాలు ఏర్పడినప్పటికీ వెంటనే వైద్య సేవలు అందించాలన్నారు.



మూడు లక్షల లడ్డూలు సిద్ధం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: శరన్నవరాత్రి ఉత్సవాలకు వస్తున్న యాత్రికులకు కోరినన్ని లడ్డూలు అందించేందుకు దేవస్థానం సిద్ధమైంది. గురువారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు లడ్డూ ప్రసాద తయారీ కేంద్రం, విక్రయ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో ఇప్పటివరకు ప్రతిరోజు 60 నుంచి 70 వేల వరకు లడ్డూ ప్రసాదం విక్రయిస్తున్నట్లు చెప్పారు. మూలా నక్షత్రాన్ని దృష్టిలో పెట్టుకొని మూడు లక్షల వరకు లడ్డూలను సిద్ధంగా ఉంచామన్నారు. ఈ పర్యటనలో దేవస్థానం సహాయ కార్యనిర్వహణ అధికారి ఎన్.రమేష్, సిబ్బంది లక్ష్మణ స్వామి, ఎంఎస్ఆర్‌కె ప్రసాద్, గుత్తేదారు ఎం.చందు పాల్గొన్నారు.



ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు : సిపి

శుక్రవారం మూలా నక్షత్రం రోజున సరస్వతీ దేవిని దర్శించుకునేందుకు మూడు లక్షల వరకు యాత్రికులు వస్తారని, ఈ క్రమంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకున్నట్లు నగర పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా తెలిపారు. గురువారం మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఫ్లైఓవర్ కింద వాహనాలకు అనుమతిని రద్దు చేసినట్లు తెలిపారు. వీఐపీ, ప్రోటోకాల్ దర్శనాలను రద్దు చేసినట్లు తెలిపారు. అదనంగా 700 నుంచి 800 మంది సిబ్బందిని మోహరించినట్లు తెలిపారు.





క్యూలైన్లలో బారులు తీరిన యాత్రికులు

సాగునీరందించి పంటలను కాపాడాలి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

• రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై కేశవరావు • ఇరిగేషన్ ఎస్ఇకి వినతిపత్రం అందజేత

పెనమలూరు : రైతులు,కౌలు రైతులు ఎంతో కష్టపడి చమటోడ్చి పంటలు పండిస్తుంటే, పంట చేతికొచ్చే టైంలో నీరు లేక దిగుబడి తగ్గిపోతుందని తెలిసినా ప్రణాళిక బద్ధంగా సాగునీరు అందించలేక పోవడం ప్రభుత్వ అసమర్ధత అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై కేశవరావు అన్నారు. కష్ణా డెల్టాలో బంటుమిల్లి, కత్తివెన్ను, బాపులపాడు, కంకిపాడు, తోట్లవల్లూరు, కోడూరు, అవనిగడ్డ, మచిలీపట్నం తదితర మండలాలలో తాగునీరు లేక ఎండిపోతున్న పొలాలకు సత్వరమే నీళ్ళు అందించి పంటను కాపాడాలని కోరుతూ విజయవాడలో ఇరిగేషన్ ఎస్ఇ రమేష్ కలిసి మెమోరాండం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టిసీమ ప్రాజెక్టు నుంచి పులిచింతల నుంచి రోజుకు 2000 క్యూసెక్కులు అదనంగా తీసుకువచ్చి పంటను కాపాడాలని కోరారు. ఇప్పుడు వరి పైరు పాలు పోసుకుని దశలో ఉన్నాయని, ఈ సమయంలో నీరు చాలా అవసరం తగినంత నీరు లేకపోవడం వలన గింజ పాలు పోసుకోక, తప్పు, తాలు పెరిగి దిగుబడి తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. వరి దిగుబడికి ఈ సమయంలో నీరు చాలా కీలకమైనది కావున వెంటనే నీటిని విడుదల చేయాలని అన్నారు. ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ అనేక ప్రాంతాలలోసహా కంకిపాడు మండలం కోమటిగుంటలాకు పరిధిలో ఉప్పులూరు వేల్పూరు, ఏలూరు కాలువ వీరవల్లి ఛానల్ ఓగిరాల ప్రాంతంలో, తోట్లవల్లూరు మండలం గరికపర్రు ప్రాంతాలలో వరిచేలలో నీళ్ల లేక ఎండిపోతున్న ప్రజా ప్రతినిధులు ఎవరూ పట్టించుకోవటం లేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం కష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, ఏపీ కౌలు రైతు సంఘం కష్ణా జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, నాయకులు కోమిటినేని నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా దాండియా సాంస్కృతికోత్సవ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ట్రెండ్‌సెట్ మాల్ 8వ వార్షికోత్సవం సందర్భంగా రెడ్ ఎఫ్ఎం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం బెంజిసర్కిల్ వద్ద గల ట్రెండ్‌సెట్‌మాల్ నందు దాండిగా నైట్ పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు ఉల్లాసంగా జరిగాయి. దసరా సండుగ సందర్భంగా దాండియా ఆట పాటలు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు రెడ్‌ఎఫ్ఎం స్టేషన్ హెడ్ క్రాంతి కుమార్ తెలిపారు. మాల్ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు దాండియా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క,రూ మాల్‌కు కుటుంబ సమేతంగా విచ్చేసి ఉల్లాసంగా గడపాలనేది తమ ఉద్దేశమన్నారు. ఈకార్యక్రమంలో వివిధ ఆటలు, పాటలతో పాటు ప్రత్యేకంగా బహుమ తులు కూడా అందిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో రెడ్ ఎఫ్ఎం ప్రోగ్రామింగ్ హెడ్ ఆదిల్ భాష పాల్గొన్నారు.



నష్టపోయిన రైతుకు సినీ నిర్మాత సాయం



ప్రజాశక్తి-అవనిగడ్డ : వరి సాగు చేసి సాగునీరు అందక తీవ్రంగా నష్టపోయిన నాగాయలంక మండలం స్వర్ణ గొంది చెందిన రైతు గోవిందరాజులు కుటుంబానికి సినీ నిర్మాత తిరుమల తిరుపతి వెంకటేశ్వర క్రియేషన్స్ అధినేత చదలవాడ శ్రీనివాసరావు 70,000 ఆర్థిక సహాయం బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. దివిసీమలో సాగునీటి కోసం రైతన్నలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా బుధవారం స్వర్ణ గొంది గ్రామంలో బుద్ధప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా తమ్మ గోవిందరాజులు తనకున్న రెండున్నర ఎకరాల పొలంలో వరి పంట వేసి తీవ్రంగా నష్టపోయాడని దీనితో బుద్ధ ప్రసాద్ ఎదుట తనకు ఆత్మహత్యే శరణ్యం అంటూ వాపోడంతో గోవిందరాజులు దినస్థితిని చూసి చలించిన బుద్ధ ప్రసాద్ రెండు రోజుల్లో చివరి భూములకు సాగునీరు అందించని పక్షంలో గోవిందరాజులు పొలంలోనే దీక్ష చేపడతానని పిలుపునిచ్చారు. ఈ విషయాన్ని ప్రసారమాధ్యమాల ద్వారా తెలుసుకున్న సినీ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు బాపట్ల జిల్లా నిజాంపట్నంలోని తన మిత్రుల ద్వారా గోవిందరాజు కుటుంబానికి 70 వేల రూపాయల ఆర్థిక సహాయం పంపించారు. గురువారం నిజాంపట్నం నుండి విచ్చేసిన శ్రీనివాసరావు మిత్రులు బుద్ధ ప్రసాద్ ను కలిసి ఆయన చేతుల మీదుగా గోవిందరా జూలు కుటుంబాని కి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మెండు లక్ష్మణరావు గ్రామస్తులు పాల్గొన్నారు

డిగ్రీ కళాశాలలో దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. లిటరరీ కల్చరల్ క్లబ్ ఏపీ ఎస్ ఎస్ డి సి స్కిల్ హబ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చదువుతోపాటు సాంస్కృతిక సాంఘిక కార్యకలాపాల పట్ల విద్యార్థులు ఎంతో ఆసక్తిగా శ్రద్ధగా ఉండాలని కోరారు. హిందీ అధ్యాపకులు గీతాదేవి, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ పథ్విజ, అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కళా ప్రదర్శనలు

• సాంస్కృతిక రంగాన్ని ప్రోత్సహించాలి : సిహెచ్ బాబూరావు • విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-విజయవాడ : భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ), ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సింగ్‌నగర్ 60వ డివిజన్ వాంబేకాలనీలో సాంస్కృతిక కళా రూపాల ప్రదర్శన గురువారం రాత్రి పెద్ద ఎత్తున కోలాహాలంగా జరిగింది. బాలబాలికలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్యాన్స్, భరతనాట్యం, కూచిపూడి, జానపద నృత్యాలు తదితర సాంస్కృతిక కళారూపాలను ఎంతో అభినయంతో ప్రదర్శించి, ఆహుతులను విశేషంగా అలరింప చేశారు. ప్రజలు పెద్ద ఎత్తున తిలకించేందుకు విచ్చేశారు. అభినయ డ్యాన్స్ గ్రూపు, రాజరాజేశ్వరి డ్యాన్స్ గ్రూపు,హంసధ్వని డ్యాన్స్ అకాడమి, అలేఖ్య, మయూరి, అజయ్, అనుశ్రీ డ్యాన్స్ మాస్టర్లు నేతృత్వంలో బాలబాలికలు పెద్ద ఎత్తున పాల్గొని కళారూపాలను ప్రదర్శించారు. నేడు సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాల తీరును సింగ్‌నగర్ 63వ డివిజన్ 'రేష్మా బృందం ప్రదర్శించిన నృత్యరూపకం విశేషంగా ఆలోచింప చేసింది. దేశ భద్రత కోసం పోరాడుతున్న ఆర్మీ జవాన్లను స్మరించుకుంటూ ఆర్మీ సాంగ్‌తో పాటు నృత్యరూపకం ప్రదర్శించి ఆహుతులను అలరింప చేశారు. డ్యాన్స్, ఇతర నృత్యరూపకాలను విశేషంగా ప్రదర్శించిన విజేతలకు ముఖ్యఅతిధుల చేతుల మీదుగా మెమెంటోలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విచ్చేసిన మాజీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ చిగురుపాటి బాబూరావు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్రమాల్యాద్రి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న, ఐద్వా, ఇతర ప్రజాసంఘాల నాయకులు వివిధ నృత్యరూపకాలు ప్రదర్శించిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజాకళారూపాలు విరాజిల్లాలని, ఆ దిశగా డివైఎఫ్ఐ, ఇతర ప్రజాసంఘాల నేతృత్వంలో నిర్వహించిన ఈ సాంస్కృతిక కళారూపాల ప్రదర్శనలు అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజాకళలను ఆదరించాలని కోరారు. కానీ నేడు సాంప్రదాయ, కళారూపాలకు ప్రభుత్వాల నుంచి ప్రోత్సాహం ఆశించిన మేరకు ఉండటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసంక్షేమ సంఘం నాయకులు భూపతి రమణారావు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు అప్పన్న, జనంలో మనం స్వచ్ఛంద సంస్థ నిర్వహుకులు పి నాగరాజు, డివైఎఫ్ఐ సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ కె నిజాముద్దీన్, యు శివ, స్పోర్ట్స్ కమిటీ నాయకులు ఎస్‌కె పీరు సాహెబ్, ఐద్వా సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు కె సరోజ, జి ఝాన్సీ, కెవిపిఎస్ నాయకులు చింతల శ్రీను, నాయకులు కుమారి, కళ్యాణ్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.







ఈవీఎం యంత్రాల తనిఖీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్లలో ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ గురువారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. రాజాబాబు పరిశీలించారు.ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ ఎలా కొనసాగుతున్నది, ఏవైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలు అధికారులను, తనిఖీ సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. ఈ తనిఖీ ప్రక్రియలో ఎన్నికల సంఘం నిబంధనలు తూ చ తప్పక పాటించాలని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల యాక్టివ్ పార్టిసిపేషన్ ఉండేలా చూడాలన్నారు.ఫస్ట్ లెవెల్ చెకింగ్ పర్యవేక్షకులు మరియు డిపిఓ ఎస్ వి.నాగేశ్వర నాయక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.



సరస్వతమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వెనిగండ్ల రాము

రామకృష్ణను పరామర్శించిన వెనిగండ్ల

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడలోని బేతవోలు 29వ వార్డు మాజీ కౌన్సిలర్ శొంటి రామకృష్ణను గుడివాడ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వెనిగండ్ల రాము పరామర్శించారు. రామకష్ణ తల్లి శొంటి సరస్వతమ్మ దశదిన కర్మకు గురువారం వెనిగండ్ల రాము హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల పరిధిలోని రామానగరం అంగన్వాడి 1వ నెంబర్ కేంద్రాన్ని గురువారం మొవ్వ ఐసిడిఎస్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. మొవ్వ ఐసిడిఎస్ సిడిపిఓ భానుమతి సూపర్వైజర్స్ విశ్రాంతమ్మ, ఆదిలక్ష్మి లు అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించడంతోపాటు రికార్డులను తనిఖీ చేశారు. అంగన్వాడిలోనే చిన్నారుల వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు అంగన్వాడి కి వస్తున్న పౌష్టికాహార వివరాలను అడిగి తెలుసుకొని అవి సక్రమంగా అందిస్తున్నది లేనిది పిల్లల తల్లుల నుండి తెలుసుకున్నారు. అంగన్వాడీ పరిసర ప్రాంతాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు.



తనిఖీ చేస్తున్న సిడిపిఒ, సూపర్‌వైజర్స్

భువనేశ్వరిని కలిసిన నాయకులు

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : తెలుగుదేశం పార్టీ జాతీయ నారా చంద్రబాబు అక్రమ అరెస్టు అనంతరం రాజమండ్రిలో ఉంటున్న నారా భువనేశ్వరిని టిడిపి కృష్ణా జిల్లా అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, అవనిగడ్డ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథ రావు(బుల్లయ్య) లు మర్యాద పూర్వకంగా కలసి సంఘీ భావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆదిరెడ్డి వాసు, యార్లగడ్డ సీతారామయ్య మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.






పార్టీ పతాకాన్ని కప్పి నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు వై.నరసింహారావు, పి.మురళీకృష్ణ, తదితరులు

సిపిఎం మాజీ సర్పంచ్ నరసింహారావు అంత్యక్రియలు

పార్టీ పతాకాన్ని కప్పి నివాళులర్పించిన నేతలు

పామర్రు : కృష్ణాజిల్లా పామర్రు మండలం కురుమద్దాలి గ్రామ సిపిఎం మాజీ సర్పంచ్, పార్టీ సభ్యుడు గుళ్లపల్లి నరసింహారావు అంత్యక్రియలు గురువారం జరిగాయి. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పిన్నమనేని మురళీకష్ణ, ఐద్వా నాయకులు పిన్నమనేని విజయ, ప్రముఖ వైద్యులు సురేష్ చంద్రారెడ్డి, పలువురు గ్రామ ప్రముఖులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించారు. ఆయన భౌతికకాయంపై సిపిఎం పతాకాన్ని కప్పి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా పిన్నమనేని మురళీకష్ణ మాట్లాడుతూ నరసింహారావుతో తనకు ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. పుట్టుగుంట సుబ్బారావు, గుళ్లపల్లి నరసింహారావు చొరవతో తాను కమ్యూనిస్టు రాజకీయాలకు ఆకర్షితుడనయ్యానని అన్నారు. నరసింహారావు ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ పార్టీ పట్ల అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేసి ఎందరికో ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఎందరికో మార్గదర్శకునిగా నిలిచారని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందు తీసుకుపోవడానికి నిరంతరం కషి చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఓ గంగాధర్, సీనియర్ నాయకులు బరిగెల భీమేశ్వరరావు, ముళ్ళపూడి విల్సన్, కె.నాగభూషణం, సిఐటియు మండల అధ్యక్షుడు ఐ.రాజు తోడేటి ఆదిశేషు, నాగేశ్వరరావు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న చేదోడు జమ



విజయవాడలో



మచిలీపట్నంలో

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో గురువారం జగనన్న చేదోడు పథకం కింద మొత్తం 24,979 మంది లబ్ధిదారులకు రూ.24 కోట్లు మేర జమ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లాలో 15,176 మంది లబ్ధిదారులకు రూ.15.18 కోట్లు లబ్ధి చేకూరింది. అలాగే కష్ణాజిల్లాలో 9,803 మంది లబ్ధిదారులకు రూ.9.80 కోట్లు జమ చేశారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్న కార్యక్రమాన్ని విజయవాడ కలెక్టరేట్లోని వీడియోకాన్ఫర్స్ హాల్ నుండి ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్, కార్పొరేషన్ చైర్మన్లు టి. శ్రీకాంత్, ఎం.శివరామకష్ణ, గౌస్‌మొహీద్, కూరపాటి గీతాంజలీ దేవి, బండి పుణ్యశీల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తిప్పలమల్లి జమలపూర్ణమ్మ, నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, బిసి కార్పొరేషన్ ఏఇ ఒ కె.రాజేంద్ర బాబు, మచిలీపట్నంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, మచిలీపట్నం మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిఆర్‌ఒ పెద్ది రోజా, బిసి కార్పొరేషన్ ఇడి ఎ.శ్రీనివాసరావు వీక్షించారు. అనంతరం లబ్ధిదారులకు నమూనా చెక్కులను పంపిణీ చేశారు.

ఒపిఎస్ అమలు చేయకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదు : బొడ్డు నాగేశ్వరరావు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, లేకపోతే వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఒపిఎస్ సాధన కోసం యుటిఎఫ్ కష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని యుటిఎఫ్ కార్యాలయంలో గురువారం చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 3.5 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు సిపిఎస్ విధానంలో పనిచేస్తున్నారని ప్రభుత్వ జిపిఎస్ విధానంతో వీరంతా తీవ్రంగా నష్టపోతారని అవేదన వ్యక్తం చేశారు. సిపిఎస్ రద్దు చేయకుండా జిపిఎస్ విధానాన్ని తీసుకొచ్చారని, ఈ విధానాన్ని ఉద్యోగులెవరూ అంగీకరించడం లేదని అన్నారు. 2004లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి సిపిఎస్ అమలు ఫైలుపై సంతకం పెట్టినప్పుడే యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకించిందని గుర్తుచేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎ.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పెన్షన్ కొనసాగితే రాష్ట్ర ఖజానా దివాళా తీస్తుందని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఇప్పటికే రాజస్థాన్, చత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ నుంచి ఓపిఎస్‌లోకి వచ్చాయని గుర్తు చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.కనకారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని తెచ్చే వరకు నిరవధిక దీక్షలు కొనసాగిస్తామన్నారు. ఈ దీక్షల్లో జిల్లా అధ్యక్షులు బి.కనకారావు, జిల్లా కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వరరావు, టి. సీతారామయ్య, అబ్దుల్ హబీబ్, ఎల్.సుభాషిణి, పెడన అధ్యక్షులు టి.పాపయ్య, బాపులపాడు సహాధ్యక్షులు పి.జగతి, పెడన కార్యవర్గసభ్యులు సిహెచ్. శ్రీనివాసరావు కూర్చున్నారు. ఎపి సిపిఎస్ ఇఎ జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ నాంచారయ్య, యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు నీలం ప్రభాకర్‌రావు, సహాధ్యక్షులు ఎండి.షౌకత్ హుస్సేన్, కోశాధికారి మరీదు వరప్రసాద్ పాల్గొన్నారు.

నష్టాల వేట..!!

● సముద్రంలో తగ్గిన మత్స్య సంపద ● మత్స్యకారులకు కష్టాలు

● దిగజారిన రొయ్య ధర ● ఆందోళనలో బోటు యజమానులు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కృష్ణాజిల్లా బందరు మండలం గిలకలదిండి ఓడ రేవులో 80 సోనా బోట్లు, 56 ఫైబర్ బోట్లు సముద్రంలో వేటకు వెళతాయి. సోనాబోట్లపై రొయ్యల వేట, ఫైబర్ బోట్లపై టూనా చేపల వేట సాగిస్తారు. ఒక్కో బోట్లో 8 మంది మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళతారు. వీరికి కాంట్రాక్టు పద్ధతిలో బోటు యజమానులు చెల్లింపులు జరుపుతారు. టూనా చేపల వేటకు వెళ్లిన ఫైబర్‌బోటు బృందాలకు పట్టుబడిన చేపల్లో సగం విలువను చెల్లిస్తారు. రెండు టన్నులు చేపలు పట్టుబడి జరిగితేనే బోటు యజమానులకు లాభసాటిగా ఉంటుంది. నిషేధం తొలగిన తర్వాత 10 సార్లు వేటకు పంపిన ఫైబర్ బోట్లకు మూడుసార్లు మాత్రమే తగిన ఆదాయం వచ్చిందని, ఏడుసార్లు నష్టాలు మూటగట్టుకోవాల్సి వచ్చిందని మత్స్యకారులు వాపోతున్నారు.

ఎల్‌నినో ప్రభావం!

చేపల వేటకు బోటును పంపితే నష్టాలు మూటగట్టుకోవాల్సి వస్తోందని బోటు యజమానులు ఆందోళన చెందుతున్నారు. దీనికి వాతావరణ పరిస్థితులు కారణంగా తెలుస్తోంది. ఈఏడాది ఎల్‌నినో కారణంగా వర్షాలు తగ్గిపోయాయి. ఈ ప్రభావంతో సముద్రంలో గాలులు మందగించి ఉక్కపోత, వేడి వాతావరణం ఏర్పడింది. నీటి కదలికలు తగ్గిపోయాయి. ఈనేపథ్యంలో చేపలు దొరకడం లేదని మత్స్యకారులు చెబుతున్నారు.

పెరిగిన ఖర్చులు.. తగ్గిన రొయ్య ధర...

రొయ్యల వేటకు వెళ్లిన సోనా బోట్లు (పెద్ద బోట్లు) బృందాలకు టన్నుకు రూ.15 వేల చొప్పున బోటు యజమానులు చెల్లిస్తారు. వారం రోజులకు 1700 లీటర్ల వరకు డీజిల్ వినియోగం అవుతుంది. కరోనా కాలంలోనే డీజిల్ ధరలను ప్రభుత్వం భారీగా పెంచింది. ఈనేపథ్యంలో ఒక్కసారి బోటును వేటకు పంపడానికి ఐస్, మత్స్యకారుల భత్యం అన్ని కలిపి రూ.2 లక్షలు ఖర్చువుతుంది. వేటకు వెళ్లినప్పుడు సుమారు టన్నున్నర వరకు రొయ్యలు దొరుకుతున్నాయి. అయితే ఇటీవల కాలంలో రొయ్యల ధరలు తగ్గిపోయాయి. కలంద రకం రొయ్యల ధరలు రూ.180 నుంచి రూ.150కు, శంకు రొయ్యల ధర రూ.100 నుంచి రూ.80కు, గుల్ల రొయ్య ధర రూ.170 నుంచి రూ.140కు తగ్గిపోయాయి. దీంతో వేటకు వెళ్లి వచ్చిన బోటుకు రొయ్యలు టన్నున్నరకన్నా తక్కువ దొరికిన సందర్భాల్లో ట్రిప్పుకు రూ.25 వేల వరకు నష్టం వస్తోంది. రెండు టన్నుల వరకు రొయ్యలు దొరికితే రూ.15 వేలు మాత్రమే మిగులుతోంది. మార్కెట్ ఒడిదుడుకులు చోటుచేసుకోవడం, తరచూ నష్టాలు రావడంతో గిలకలదిండిలోని 80 సోనా బోట్లలో 20 బోట్లను నిలిపివేశారు. ప్రస్తుతం 60 బోట్లు మాత్రమే వేటకు వెళుతున్నాయి.



వేటకు వెళితే నష్టాలొస్తున్నాయి

బడుగు వీరకుమార్, ఫైబర్ బోటు యజమాని, బందరు కోట, మచిలీపట్నం మండలం

ఈనెల 9 నుండి 19వ తేదీ వరకు పది రాత్రుళ్లు సముద్రంలో వేట చేశారు. 600 కిలోల వరకు టూనా చేపలు దొరికాయి. వీటిలో 70 కిలోలు పాడైపోయాయి. బాగున్న చేపలకు కిలో రూ.70 చొప్పున రూ.37,100, పాడై పోయిన (డిసి) చేపలకు కిలోకు రూ.15 చొప్పున 1,050 చేతికి వచ్చాయి. మొత్తం రూ.38,150లలో మత్స్యకారుల బృందానికి పోను రూ.19,075 మిగిలింది. ఆయిల్ ఖర్చు, మత్స్యకారులకు బత్యం (సముద్రంలో వంటకు సరుకులు, తాగునీరు), చేపల నిల్వకు ఐస్ రూ.40 వేలు ఖర్చయ్యాయి. దీంతో రూ.20,925 వరకు నష్టపోవాల్సి వచ్చింది. వేటపై నిషేధం ఎత్తేసిన తర్వాత 10 సార్లు వేటకు వెళితే మూడు సార్లు మాత్రమే రెండు టన్నుల వరకు చేపలు దొరికాయి.



కరోనా తర్వాత సరైన ఆదాయాలు ల్లేవు

లంకె రామచంద్రరావు, సోనా బోటు యజమాని, గిలకలదిండి, మచిలీపట్నం మండలం

కరోనా తర్వాత డీజిల్ ధరలతోపాటు మిగిలిన అన్ని ఖర్చులూ పెరిగిపోయాయి. రొయ్యల ధరలు తగ్గిపోయాయి. బోటు వేటకెళితే ఒక్కోసారి ఖర్చులు కూడా రావడం లేదు. బోటు యజమానులు అప్పులపాలవుతున్నారు. దీంతో 20 సోనా బోట్లు వేటకు వెళ్లకుండా నిలిపివేశారు.

ఎండిపోతున్న పంటలను కాపాడాలి : టిడిపి

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : విద్యుత్ కోతలతో ఎండిపోతున్న పంటలు రక్షించడానికి, వ్యవసాయ రంగానికి 9 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర రైతు సంఘాల నేతలు డిమాండ్ చేశారు.బాపులపాడు మండలం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం రైతు సమస్యలపైటిడిపి రైతు సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాగునీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు మాట్లాడుతూ హనుమాన్ జంక్షన్ సబ్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ జంక్షన్, కొత్తపల్లి, మడిచర్ల, తేలప్రోలు, మీర్జాపురం, మల్లవల్లి, రంగన్నగూడెం, వేలేలు, వీరవల్లి, మల్లవల్లి, రేమల్లి, ఆరుగొలను, బొమ్మలూరు తదితర గ్రామాల్లో విద్యుత్ కోతలతో రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. ఆయా గ్రామాల్లో వరి, చెరుకు, ఆయిల్ ఫాం, కొబ్బరి, మిర్చి, మొక్కజొన్న, కూరగాయల పంటలు అధికంగా సాగు చేయడం జరిగిందన్నారు. వరి పొట్ట దశలోనూ, చెఱకు డిసెంబర్ మొదటి వారంలో నరకవలసిన దశలోనూ ఉందన్నారు. ఈ సబ్ స్టేషన్ల పరిధిలో వ్యవసాయ రంగానికి విపరీతంగా కోతలు విధిస్తూ కనీసం ఏడు గంటలు కూడా కరెంటు సరఫరా లేకపోవడంతో రైతులు



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఇబ్బందులు పడుతున్నారన్నారు. సందర్భంగా రైతు సంఘాల నేతలు హనుమాన్‌జంక్షన్ ఏపీసిపిడిసిఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. శ్రీనివాసరావుకు వ్యవసాయ రంగానికి 9 గంటలు విద్యుత్తు ను కొనసాగించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

ప్రియుషకు పలువురు అభినందనలు

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 హ్యాండ్ బాల్ లో రజత పతకం సాధించిన ప్రియుషను గురువారం జరిగిన కార్యక్రమం లో గన్నవరం సెయింట్ జాన్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ కుమార్ అభినందించారు. తెనాలి లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల పాఠశాల క్రీడా సమాఖ్య హ్యాండ్ బాల్ అండర్ 17 బాలికల కష్ణా జిల్లా జట్టు నుండి గన్నవరం వి. యస్ యస్.టి జాన్స్ పాఠశాల రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ లో 9వ తరగతి విద్య నభ్యసిస్తున్న డి. నాగప్రియూష ప్రాతినిధ్యం వహించింది. రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో జట్టు అసమాన ప్రతిభ కనబరచడం తో జట్టు ద్వితీయ స్థానం సాధించింది. దానితో ప్రియూష జట్టు రజత పతకం కైవసం చేసుకున్నట్లు సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రియూషను సంతోష్ కుమార్ అభినం దించారు.

ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటా

- మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి భయపెట్టి పాలనా చేయాలని చూస్తున్నారని, మాజీమంత్రి పేర్ని నాని నాపై పోలీస్‌లతో కుట్రలు చేస్తున్నాడని, తప్పు చేయని తాను దేనికీ భయపడనని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. గురువారం స్థానిక నియోజక పార్టీ కార్యాలయంలో తెదేపా నాయకులతో కలసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో రవీంద్ర మాట్లాడుతూ స్థానికంగా శాసన సభ్యులు పేర్ని నాని పోలీస్‌లను అడ్డు పెట్టుకుని కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు. సోమవారం రోజు తాను బీసీ సంఘాలతో కలసి నారా భువనేశ్వరి సంఘీభావం కోసం రాజమండ్రికి వెళ్తానని కక్షకట్టి అక్రమ నిర్బంధం చేసారన్నారు. తనను ఒక నక్సలైట్, టెర్రరిస్ట్‌లా ఇబ్బందులు పెడుతూ చల్లపల్లి, అవనిగడ్డ, కత్రివెన్ను, పెడన, ఇలా ఒక చోటికి కాదు అనేక స్టేషన్స్ తిప్పి మాన సికంగా ఇబ్బందిపెట్టి నా అత్మస్థైర్యన్ని దెబ్బతీయాలని ప్రయత్నించారన్నారు. పేర్ని నాని, పోలీస్‌లు తనను ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా వారి అవినీతి అక్రమాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తునే ఉంటానన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని గ్రామ సర్వేయర్ల వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : గ్రామ సర్వేయర్ల ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి గ్రామ,వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు జి.గోపిచంద్ ఆధ్వర్యంలో గురువారం కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్, అపరాజిత సింగ్ కలిసి వినతి పత్రం అందజేశారు.రీసర్వే లో భాగంగా మచిలీపట్నం డివిజన్ పరిధిలో పనిచేస్తున్న గ్రామ సర్వేయర్లును ఉయ్యూరు డివిజన్ పరిధిలో (పమిడి ముక్కల, మొవ్వ, పామర్రు మండలాల్లో) డిప్యూటేషన్ వేశారని, దీని వలన వీరు ప్రతిరోజు 120 కిమీ పైగా ప్రయాణం చేయవలసి ఉండ డంతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కుంటు న్నారన్నారు. కాబట్టి సదరు సర్వేయర్లను తాము పని చేస్తున్న డివిజన్ పరిధిలోని మండలాల్లోకి డిప్యూటేషన్ ఇవ్వలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సంఘ నాయకులు నవీన్, సాయిరాం, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

దుర్గగుడిలో అంతులేని అవినీతి : టిడిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గగుడిపై అంతులేని అవినీతి జరుగుతోందని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు ఘాటుగా విమర్శించారు. గురువారం మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దుర్గగుడిలో రూ.5000 ఇస్తే ఆశీర్వచనం, రూ.2000 ఇస్తే అంతరాలయ దర్శనం లాగా అవినీతి భారీగా జరుగుతుందన్నారు. దుర్గగుడి అంతరాలయంలో ఉత్సవాల శోభ ఏమాత్రం లేదని, బంగారు తాపడం వెలిసిపోయిందని ఏడుకొండలు విమర్శించారు. గతంలో 8 కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మించిన పెర్గొలా కూడా పడగొట్టేసారని అన్నారు.వెలంపల్లి శ్రీనివాసరావు అనుచరులు దుర్గ గుడిపై తమ ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కడవకొల్లు నరసింహారావు

సాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-అవనిగడ్డ : వర్షాభావ పరిస్థితుల వల్ల ఎదురైన సాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు తెలిపారు. గురువారం అవనిగడ్డలో పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివిసీమలో వ్యవసాయం 60 శాతం కాలువలు 40 శాతం వర్షాలపై ఆధారపడి సాగు జరుగుతుందన్నారు. అయితే గత నాలుగు సంవత్సరాలుగా ఈదురు గాని సమస్య వర్షాభావ పరిస్థితులు వల్ల ఈ ఏడాది ఎదురైందని తెలిపారు. అది కూడా గతంలో రొయ్యలు చెరువులు వేసి ఇప్పుడు వాటిని సాగుభూములుగా మార్చుకున్న క్రమంలో సౌడు ఎక్కువగా తయారై వేగంగా ఉప్పు శాతం పెరిగిపోవడంతో పాటు ఆ భూముల్లో నీరు పెట్టిన రెండు రోజులకే ఇంకిపోతుందని దానితోపాటు పగుళ్లు కూడా ఏర్పడతాయన్నారు. అటువంటి పరిస్థితి నాగాయలంక కోడూరు దిగువ ప్రాంతాల్లో ఉండటంవల్ల కొన్ని భూములు పంట చేసినప్పటికీ ఎండిపోతున్న పరిస్థితులు కనబడుతున్నాయన్నారు. పట్టిసీమ నుండి కూడా ఏడువేల క్యూసెక్కుల నీటిని కష్ణా నదికి తరలించడంతోపాటు పులిచింతల నుండి 11 వందల క్యూసెక్కుల నీటిని కూడా విడుదల చేయటంతో కష్ణ బ్యారేజీ నుండి కే ఈ పీ కెనాల్ కు 1000 క్యూసెక్కుల నీటి రానున్నదని తద్వారా రెండు రోజుల్లో సాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సైతం బాబురావు తదితరులు పాల్గొన్నారు

బ్రిడ్జి నిర్మించాలని ఎడ్లలంక గ్రామస్తుల దీక్ష

ప్రజాశక్తి-అవనిగడ్డ : గత ఏడాది అక్టోబర్ 20వ తేదీన అవనిగడ్డకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తరచూ వరదలకు గురవుతున్న పాత ఎడ్లలంక గ్రామానికి హైలెవిల్ బ్రిడ్జి నిర్మిస్తామని ఇందుకోసం రూ 8.50కోట్లు నిధులు కూడా మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించగా అది నేటికీ నెరవేరకపోవడంతో ఎడ్లంక గ్రామస్తులు దీక్షకు పూనుకున్నారు. గురువారం కష్ణానది వద్ద గ్రామ సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం ఆధ్వర్యంలో గ్రామస్తులు మహిళలు దీక్ష నిర్వహించారు. వీరి దీక్షలకు జనసేన పార్టీ నాయకులు గుడివాడ శేషుబాబు మట్టి వెంకటేశ్వరరావు తో పాటు టిడిపి నాయకులు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం, నియోజకవర్గ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, పార్టీ కార్యకర్తలతో వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం దీక్ష చేస్తున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గోవా గోవర్ధన్, కన గాల సత్యంబాబు, దోవాయేసు పాలెపు వెంకటేశ్వరరావు దీక్షలో పాల్గొన్నారు

సర్వే పూర్తయిన భూమికి హక్కుపత్రం : తహశీల్దార్

ప్రజాశక్తి-మోపిదేవి : పల్లెల్లో ప్రజల ఆస్తులకు వ్యవసాయ కమతాలకు సరైన హద్దులు నిర్ణయించి శాశ్వత భూహక్కు భూ రక్షా పథకం కింద సర్వే పూర్తయిన తర్వాత ప్రతి ఆస్తికి సరైన హక్కు పత్రం ఇస్తామని మోపిదేవి మండల తాసిల్దార్ కె నవీన్ కుమార్ తెలియజేశారు. మొదటి విడత కింద మొత్తం మోపిదేవి మండల పరిధిలోని 17 రెవెన్యూ గ్రామాలకు గాను ఐదు గ్రామాల్లో ఈ సర్వే చేపట్టనున్నట్లు మండల సర్వేయర్ సుంకర రామకష్ణ బాబు తెలియజేశారు. సర్వే పూర్తయిన తర్వాత పటిష్టమైన హద్దురాళ్లను కూడా ప్రభుత్వమే సరఫరా చేసి వివాదాలు లేని భూమి వారి హక్కుదారులకు అందిస్తామని తెలిపారు.

వైభవంగా శరన్నవరాత్రి వేడుకలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ దేవస్థానములో దసరా శరన్నవరాత్రులలో భాగంగా గురువారం అమ్మ వారు శ్రీ గాయత్రీ దేవిగా అలంకరణ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి అభిషేకం అనంతరం నిత్యార్చన, సహస్ర కుంకుమార్చన, సహస్ర కుంకుమార్చన, శ్రీ గాయత్రీ మూల మంత్ర హవనములు నిర్వహించారు. అనంతరం శ్రీ అమ్మవారికి వివిధ రకముల ఫలరసాలు, పంచామతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, అనంతరం లక్షకుంకుమార్చన నీరాజన మంత్రపుష్పాలు నిర్వమించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు, ధర్మకర్తల మండలి అధ్యక్షులు శేషం వీర వెంకట కష్ణ మూర్తి దంపతులు, సభ్యులు పామర్తి వెంకట స్వామి దంపతులు, బాడిగ లీలా సౌజన్య , నారేపాలెం వెంకట నిర్మల పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ చేశారు. **ప్రజాశక్తి-గుడివాడ** : విజయదశమిని పురస్కరించుకుని దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు 5వ రోజు గురువారం అమ్మవారు పలు దేవలయాలలో వివిధ రూపాలలో దర్శనమించారు. స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలల్లో భాగంగా అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరీ అవతారంలో దర్శినమిచ్చారు. దేవస్థానము అభివృద్ధి కమిటి చైర్మన్ చందరాల హరిరాంబాబు, కార్యనిర్వహాణాధికారి షణ్యగం నటరాజన్, కమిటీ సభ్యుల నేతృత్వంలో అమ్మవార్కి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే స్థానిక గౌరీశంకరపురంలో వేంచేసియున్న శ్రీ గౌరీశంకరస్వామి వారి దేవస్థానములో శ్రీధనలక్ష్మీదేవిగా భక్తులకు దర్శినమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానము అభివృద్ధి కమిటి చైర్మన్ పంచకర్ల వెంకట్, సభ్యులు, షణ్యగం నటరాజన్, పట్టణ ప్రముఖులు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే గుడివాడలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవలల్లో భాగంగా అమ్మవారు శ్రీ వైష్ణవిమాత అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో అభివృద్ధి కమిటి చైర్మన్ దుడ్డు చిన్నా, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు),ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్** : దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఐదవరోజు గురువారం చండికాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. బాపులపాడు మండల కోడూరుపాడులో వైస్ ఎంపీపీ చందు రమాదేవి, శ్రీనివాసరావు దంపతుల ఆధ్వర్యంలో భజన కార్యక్రమం 'అంగరంగ వైభవంగా నిర్వహించారు. భవాని మాలదారులు, అయ్యప్ప మాలదారులు, గ్రామ స్తులు, భక్తులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు మల్లవల్లిలో చండికాదేవి అలంకరణలోని అమ్మవారికి పోలవరపు బాపయ్య దంపతులు సహస్రనామ కుంకు మార్చన నిర్వహించారు. వీరవల్లి షిరిడిసాయిబాబా మందిరంలోని అమ్మవారికి అర్చకులు శ్రీనివాసరావు పర్యవేక్షణలో కమిటీసభ్యులు కోడెబోయిన బాబి, 'రావి ఈశ్వర్, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపల్లి, రంగయ్యప్పా రావుపేట, తదితర గ్రామాల్లో మహిళలు దర్శించు కున్నారు.

వేలం ద్వారా 16 బార్ల మంజూరుకు నోటిఫికేషన్

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్రంలో 2023-2025 సంవత్సరాలకుగాను రెండేళ్ల కాల పరిమితితో గల లైసెన్సులను 16 బార్లకు వేలం ద్వారా మంజూరు చేసే నిమిత్తం మద్య నిషేధ, ఆబ్కారీ సంచాలకుల వారు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆ శాఖ కమిషనర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2023-2024 సంవత్సరానికిగాను లైసెన్సు ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బిడ్ అమౌంట్ చెల్లింపులో విఫలమైన యజమానులకు చెందిన బార్లను వేలం ద్వారా ఒత్సాహికులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. బార్ల కేటాయింపు పూర్తిగా ఈ వేలం, ఆన్‌లైన్ లాటరీ పద్ధతిలో జరుగుతుందని పేర్కొన్నారు. బార్ల లైసెన్సుల కోసం అభ్యర్థులు ఈనెల 19వ తేదీ నుండి తమ పేర్లను నమోదు, రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈరిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈనెల 28వ తేదీన ఆన్‌లైన్‌లో జరుగుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు తాము అభ్యర్థించే బారుకు అనుగుణంగా దరఖాస్తు రుసుము (తిరిగి చెల్లింపు జరగదు) చెల్లించాలని పేర్కొన్నారు. 50 వేల జనాభా వరకు రూ.5 లక్షలు, 50 వేలుపైబడి 5 లక్షలలోపు జనాభా వరకు రూ.7.5 లక్షలు, 5 లక్షల జనాభాపైబడితే రూ.10 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. నగరపాలికలు, ప్రదేశాల వారీగా బార్ల వివరాలు, ఆఫ్‌సెట్ ధరలు గజిట్ నోటిఫికేషన్‌తో జోడించినట్లు తెలిపారు. పూర్తి సమాచారం నిమిత్తం ఒత్సాహికులు http://apcpe.aptonline.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు. సమాచారం కోసం 9533262333, 8497981234 నెంబర్లలో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న క్రెడాయ్ సభ్యులు

రేపటి నుండి క్రెడాయ్ ప్రాపర్టీ షో

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఈ నెల 21, 22, 23 తేదీల్లో క్రెడాయ్ 9వ ప్రాపర్టీ షో జరగనుంది. విజయవాడలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో నందు ఈ ప్రాపర్టీ షోను నిర్వహిస్తున్నారు. క్రెడాయ్ ప్రాపర్టీ షో ఆవిష్కరణ కార్యక్రమం గురువారం హెూటల్ హయత్ ప్లేస్ జరిగింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం మనీష్ కుమార్ సింగ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగానికి చెందిన అన్ని విభాగాలను క్రెడాయ్ ప్రాపర్టీ షో ద్వారా ఒకే వేదికపైకి తీసుకురావడం శుభపరిణామమని అన్నారు. ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు క్రెడాయ్ కృషి అభినందనీయమని కొనియాడారు. నిర్మాణ రంగంలోని అత్యాధునిక సాంకేతికత, అధునాతన ప్రాజెక్టులను ఒక చోటికి తీసుకురావడమే కాకుండా, గృహ రుణ సదుపాయాలను సైతం ప్రాపర్టీ షో ద్వారా అందించడం హర్షణీయమని తెలిపారు. క్రెడాయ్ విజయవాడ చాప్టర్ ప్రెసిడెంట్ దాసరి రాంబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రాపర్టీ షోగా తమ 9వ ప్రాపర్టీ షోను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వందకు పైగా ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను ఒక వేదికపైకి తీసుకొచ్చి ఈ ప్రాపర్టీ షోను అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. సొంతింటి స్వప్నాన్ని సాకారం చేసుకోవాలనుకునే వారికి ఈ ప్రాపర్టీ షో అత్యుత్తమ అవకాశమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీ రమణరావు, విజయవాడ చాప్టర్ జనరల్ సెక్రటరీ వరదా శ్రీధర్, ట్రెజరర్ తుమ్మల వంశీ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సాఫ్ట్ టెన్నిస్ పోటీలు



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఐదు రోజుల పాటు జరిగిన 18వ జాతీయస్థాయి జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ పోటీలు గురువారం ఘనంగా ముగిశాయి. దేశ వ్యాప్తంగా 23 రాష్ట్రాల నుంచి సుమారు 600కుపైగా క్రీడాకారులు పాల్గొన్న ఈ టోర్నమెంట్‌లో క్రీడాకారులు గెలుపు కోసం విశేషంగా కషి చేశారు. అన్ని విభాగాల్లోనూ తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచారు. ముగింపు కార్యక్రమానికి ఎన్‌టిఆర్ జిల్లా క్రీడాప్రాధికారసంస్థ (డిఎస్ఎ) చీఫ్ కోచ్ ఎస్ఎ అజీజ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనతికాలంలోనే దేశంలో సాఫ్ట్ టెన్నిస్ ఎంతో అభివద్ధి చెందిందన్నారు. ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ కషి ఫలితంగా విజయవాడకు చెందిన ఎన్ అనూష ఇటీవల చైనాలో జరిగిన ఆసియా క్రీడలలో సాఫ్ట్‌టెన్నిస్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించిందన్నారు. జాతీయస్థాయి జూనియర్ ఛాంపియన్ షిప్‌లోనూ నగర క్రీడాకారిణి ఎం భావన అత్యుత్తమ ప్రతిభను కనబరిచి కాంస్య పతకాన్ని సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, పతకాలు సాధించిన వారికి నగదు పురస్కారాలను కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజులలో విజయవాడలో మరిన్ని జాతీయస్థాయి పోటీలు నిర్వహించేందుకు సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ సిద్ధంగా ఉండటం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ టెన్నిస్ ఫెడరేషన్ కోశాధికారి విజయ్ సోలంకి, రాష్ట్ర సంఘం చైర్మన్ దారం నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి డి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అరుదైన ఘనత సాధించిన రాంప్రదీప్

ప్రజాశక్తి-తిరువూరు



365 రోజుల్లో 365 వ్యాసాలను వివిధ అంశాలపై రాసిన అతికొద్ది మంది రచయితలలో ఒకరిగా తిరువూరుకు చెందిన జనవిజ్ఞాన వేదిక ప్రతినిధి ఎం.రాంప్రదీప్ అరుదైన ఘనతను సాధించారు. రాంప్రదీప్ ప్రస్తుతం తిరువూరు మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయు డిగా పని చేస్తున్నారు. ఇప్పటి వరకు 1600లకు పైగా వ్యాసాలు, 6 పుస్తకాలు, వందకుపైగా పుస్తక సమీక్షలు రాశారు. ఆయన వ్యాసాల్లో ప్రతిజ్ఞ చేద్దాం, మతం మతానికి ప్రత్యామ్నాయం కాదు, మరో సాంస్కతిక పునరుజ్జీవన ఉద్యమం అవసరం, మనిషిని మనిషిగా చూసేది అంబేద్కరిజం, నాస్తికత్వమూ మత స్వేచ్ఛే వంటి వ్యాసాలు అత్యంత ప్రజాదరణ పొందాయి. ఆయన ఎక్కువగా శాస్త్రీయ దకృథం, అణగారిన వర్గాల వారి హక్కులు తదితర అంశాలపై వ్యాసాలు రాశారు. చెకుముకి మాస పత్రికలో ఆయన వ్యాసాలు ప్రచురితం అవుతున్నాయి.

ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ కాకాని వెంకటరత్నం కళాశాలలో గురువారం కంటి ఆసుపత్రి ఐకాన్ కేర్ యాజమాన్యం, నేత్ర వైద్య బృందం సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.రాయప్ప, వైస్ ప్రిన్సిపాల్ స్వామి, గాంధీ, సిహెచ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

'హరివిల్లు' ఫార్చ్యూన్ గ్రాండియర్ ప్రారంభం





విజయవాడ: రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అత్యంత విశ్వసనీయమైన రియల్ ఎస్టేట్ సంస్థగా పేరు పొంది, గత నాలుగు సంవత్సరాలుగా అత్యాధునికమైన, సౌకర్య వంతమైన తొమ్మిది ప్రాజెక్టులు దిగ్వి జయంగా పూర్తి చేసినట్లు హరివిల్లు ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వేములపల్లి లక్ష్మణచౌదరి తెలిపారు. విలాసవంతమైన గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ 'ఫార్చ్యూన్ గ్రాండియర్' పదో వెంచర్‌ను గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ప్రారంభించినట్లు చెప్పారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో సమూలమైన మార్పులు చేసి సరికొత్త ఆలోచనలతో గృహనిర్మాణ రంగంలో అద్భుతాలు సృష్టిస్తున్న హరివిల్లు ప్రమోటర్స్, డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ గన్నవరంలో గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ 'ఫార్చ్యూన్ గ్రాండియర్' పేరుతో మెగా వెంచర్‌కు శ్రీకారం చుట్టిందన్నారు. గడిచిన నాలుగేళ్లలో అనేక కుటుంబాలకు సొంతింటిని అందజేసి, వినియోగదారుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించామన్నారు. ఇతర వివరాలకు 8143452143, 85004 44414 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సేల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాస్తి ప్రసన్న కోరారు.

బకాయి వేతనాలు చెల్లించాలి

మున్సిపల్ క్లాప్ ఆటోడ్రైవర్ల ఆందోళన



ప్రజాశక్తి-విజయవాడ: బకాయిపడిన వేతనాలు మంజూరు చేయడంతో పాటు ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని క్లాప్ ఆటో డ్రైవర్లు గురువారం పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఎపి మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ప్రజారోగ్య విభాగంనకు సంబంధించి నగరంలోని ఎక్సెల్‌ప్లాంట్‌తో పాటు మొత్తం ఆరు శానిటేషన్ సర్కిల్స్‌లో మునిసిపల్ క్లాప్ ఆటో డ్రైవర్లు వందలాది మంది నిరసన వ్యక్తం చేశారు. ఎక్కడికక్కడ పని బంద్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు టి.ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, స్వయంభూ ట్రస్ట్ యాజమాన్యం క్లాప్ ఆటో డ్రైవర్ల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని విమర్శించారు. సెప్టెంబర్ మాసం వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. పెరిగిన ధరలు, కార్మికులు చేస్తున్న శ్రమకనుగుణంగా నెలకు రూ.18,500 వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

93 మందికి వైద్య పరీక్షలు

విజయవాడ: రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్, హర్ష వాస్క్యులర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్తంగా భారతినగర్ వంద అడుగుల రోడ్డులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 93 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రెసిడెంట్ ఎండి అమానుల్లా, క్లబ్ సెక్రటరీ గుండారపు శ్రీనివాసరావు, గుత్తికొండ శ్రీరామ్, వెలగపూడి సాంబశివరావు, నిమ్మగడ్డ దుర్గాప్రసాద్, వెలగపూడి వెంకటేశ్వరరావు, వి.దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

